
# సత్యవాక్కు



# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

February - 2012

సంవత్సర చందా రూ. 50/-

# సంక్షిప్త వార్తలు

2012 జనవరి 17వ తేదీ మంగళవారం రామచంద్రపురం మండలం ఓదూరులో జరిగిన సువార్త కూటములో జాషువా గూటం గారు వాక్యోపదేశము చేసిరి. ఓదూరులో యున్న స్థానిక సంఘము ఆరోజున తమ వార్షికోత్సవము జరుపుకొనిరి. అక్కడనున్న సంఘము దినదినము ఆత్మీయాభివృద్ధి నొందుచున్నది. ఓదూరులో యున్న సంఘము తమ ఆలయమును సుందరవంతముగా తీర్చిదిద్దుకొనిరి. అక్కడ సోదరులు రాజేష్ గారు, లోవరాజు గారు సువార్త పరిచర్య చేయుచూ ప్రభువుపనిలో ముందుకు సాగుచున్నారు. ప్రభువునందు గతంలో నిద్రించిన పి. సుందరరావుగారి సతీమణి విజయ ఆశీర్వాదము గారు ఈ యువకులకు తగిన సలహాలు, సహాయాన్ని అందించుచు ప్రభువు పని కుంటపడకుండా చూచుచున్నారు.

2012 జనవరి 21వ తేదీ శనివారము సత్యవాణి క్రీస్తుసంఘ ఆవరణములో బోధకుల సదస్సు జరిగెను. వందలాది సువార్తికులు పలుజిల్లాల నుండి వచ్చి దేవుని గ్రంథము నుండి మంచి సంగతులను వినగల్గిరి, నేర్చుకొనగల్గిరి. ఆ దినము అమెరికాలోని బ్లూరివర్ క్రీస్తుసంఘ పెద్దలలో ఒకరు సోదరులు రస్‌సిమ్మన్స్ గారు సతీసమేతముగా ఆ సదస్సులో పాల్గొనిరి, వాక్యపరిచర్య చేసిరి. రస్‌సిమ్మన్స్ గారు అమెరికాలో వ్యాపారవేత్తయే గాని అక్కడ స్థానిక క్రీస్తు సంఘ పెద్దలలో ఒకరు. వాక్యమునందు ప్రతిభావంతులు. 23వ దావీదు కీర్తనపై ఆధారపడి సంఘనాయకత్వ లక్షణములను అనేకము ఆయన ఉపదేశించిరి. తదుపరి సోదరులు యన్. ఏలియా, జి.షద్రక్ గార్లు కూడా వాక్యోపదేశము గావించిరి. మధ్యాహ్న కాలమందు స్త్రీలకు జరిగిన ప్రత్యేకకూడికలో రస్‌సిమ్మన్స్ గారి సతీమణి షెర్లీ గారు స్త్రీలకు చక్కటి పాఠమునుపదేశించిరి. వచ్చిన వారందరికీ మంచి భోజనము ఏర్పాటుచేయబడెను.

2012 జనవరి 27 నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు సోదరులు రిక్కీగూటం గారును, అమెరికా నుండి వచ్చిన రిక్‌జాన్సన్ గారును ఒరిస్సాలో పలుప్రాంతములు దర్శించిరి. సంబల్‌పూర్, బొలాంగీర్, సోనాపూర్, ఫుల్‌బాణి, పదంపూర్, గజపతి, కొందామల్ ఏరియాలలో సువార్త ప్రకటించిరి. 17గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. మరి 8 మంది బాప్తిస్మము పొందుటకు నిశ్చయించుకొనగా, ప్రభుత్వపు అనుమతిని వారు పొందాలని స్థానికులు అడ్డుపెట్టగా, అందునిమిత్తమై వారు ప్రభుత్వానుమతి కొరకు కనిపెట్టవలసి వచ్చినది. ఒరిస్సా రాష్ట్రములో యున్న విచిత్ర వాతావరణమునకు ఇదొక నిదర్శనము.

కొందామల్ ఏరియాలో క్రైస్తవులు ఇంకను భయానక వాతావరణములోనే జీవించుచున్నారు. రిక్కీగారు, జాన్సన్ గారు దివ్యజ్యోతి సెంటర్‌లో కొంతసమయమును గడిపిరి. అక్కడ అనేకమంది క్రైస్తవులు మతహింస వలన

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada,A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 32 ఫిబ్రవరి - 2012 సంచిక -7


## క్రీస్తు ఏల చనిపోయెను ?
(Why Did Christ Die ? )

యేసు క్రీస్తు నిజముగా దేవుని కుమారుడైతే, మనుష్యావతారమెత్తిన దేవుడైతే సిలువపై ఎందుకు చని పోయారు? నాటి రాజు ఆయనకంటె శక్తిమంతుడా? యనే ప్రశ్నను కొందరు శ్రోతలు వ్రాసారు. ఇవి ప్రాముఖ్యమైన ప్రశ్నలు. క్రీస్తు ఎందుకు చనిపోయారో మనము తెలిసికొనుట అవుసరము. యేసుప్రభువు చనిపోవాలని కోరారా? మనుష్యు లాయనను బలవంతముగా లాంగ దీసుకొని పట్టుకో గలిగారా? ఆయన మరణిస్తారని యేసుకు తెలుసా? నిజానికి ఆయన ఎందుకు చనిపోయారు? అనే ప్రశ్నలకు జవాబును కనుగొనాలి.

యేసు చనిపోవనాశించారా? ఆయన దేవుని కుమారుడు, నిజమే, గాని నీవలెను నావలెను ఆయన మానవుడు కూడా. రోమా సైనికులతో కొరడాలతో కొట్టబడడానికి ఆయన ఆశించలేదు. సిలువకు మేకులతో కొట్టబడి దానిపై

వ్రేలాడుచు మరణించాలని ఆయన కోర లేదు. సిలువ ఆయన కొౕక చేదైన గిన్నె వంటిది. ఆయన మరణించక ముందు రాత్రి గెత్సెమనే వనంలో ఆయన ఇట్లు ప్రార్థించారు : "తండ్రీ యీ గిన్నె నా యొద్ద నుండి తొలగించుటకు నీ చిత్తమైతే తొలగించుము; అయినను నా యిష్టము కాదు, నీచిత్తమే సిద్ధించునుగాక అని ప్రార్థించెను. అప్పుడు పరలోకము నుండి యొక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను. ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట నేలపడుచున్న గొప్ప రక్త బిందువుల వలె ఆయెను" (లూకా 22: 42,43). ఆయన "శరీరధారియై యున్న దినములలో మహారోదనముతోను కన్నీళ్ల తోను, తన్ను మరణమునుండి రక్షింపగల వానికి ప్రార్థనలను యాచనలను సమర్పించెనని" హెబ్రీ 5:7లో వ్రాయబడి యున్నది. ఆయన ఈ శ్రమలు, మరణము కోరుకోలేదు గాని దేవుని చిత్తానికి లోబడుచు ఆయన సిలువను సహించారు (హెబ్రీ 12:2). ఆయన దేవుడే అయినను "ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందు నంతగా, అనగా సిలువ మరణము పొందు నంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:8).

తరువాత, మానవులు యేసు ప్రభువును బలవంతముగా లొంగదీసి పట్టుకొనగల్గిరా? యనే ప్రశ్నను మ... చూద్దాం. యేసుప్రభువు తాను సువ... ప్రకటించుచున్న ఆరంభదినాల్లో నజరే... లోని ప్రజలు అసూయవలన "ఆగ్రహ... తో నిండుకొని లేచి ఆయనను పట్టణము... నుండి వెళ్లగొట్టి ఆయనను తలక్రిందు... పడ ద్రోయవలెనని తమ పట్టణ... కట్టబడిన కొండపేటవరకు ఆయన... తీసికొనిపోయిరి. అయితే ఆయన వా... మధ్యనుండి దాటి తన మార్గమున వె... పోయెను" అని లూకా 4:29, 30... వ్రాయబడి యున్నది.

యేసు చనిపోవుటకు సమయ... పూర్తియగువరకు ఆయనను ఎవ... చంపలేదు. యూదులు మొదటినుం... ఆయనను చంపజూచారు. "వారాయన... పట్టుకొన యత్నము చేసిరిగాని ఆయ... గడియ యింకను రాలేదు గనుక ఎవడు... ఆయనను పట్టుకొనలేదు" (యోహా... 7:30).

యూదులలో పరిసయ్యులు అ... పలుకుబడిగల గుంపు ఒకటి యుండేది... వారు దేవుని వాక్యానికి బదులు మాన... కల్పిత సూత్రములను పద్ధతులను బోధి... చేవారు. అట్టివారు 'తమ హృదయమ... లతో గాక పెదవులతోనే దేవుని నారాధి... చుచున్నారని చెప్పి యేసుప్రభువు వారిని... గద్దించారు (మత్తయి 15:7-9). అంద...

వలన పరిసయ్యులు, ప్రధాన యాజకులు ఆయనను ద్వేషించారు. వారుయనను పట్టుకొనడానికి బంట్రౌతులను పంపారు (యోహాను 7:32). వారు వెళ్లి ఆయన చెప్పుచున్న బోధను కొంతసేపు విని వట్టి చేతులతో "ప్రధాన యాజకుల యొద్ద కును పరిసయ్యుల యొద్దకును వచ్చిన ప్పుడు వారు ఎందుకు మీరాయనను తీసికొని రాలేదని అడుగగా, ఆ బంట్రోతులు – ఆ మనుష్యుడు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడలేదనిరి" (యోహాను 7:45, 46).

యేసుప్రభువు బహిరంగముగా యూదుల దేవాలయములో ధైర్యముగా బోధించేవారు, ఆయన శత్రువులనుండి సులభముగా తప్పించుకొనేవాడు. "యేసు –అబ్రాహాము పుట్టకమునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని" బోధించారు. "కాబట్టి వారు ఆయన మీద రువ్వుటకు రాళ్లు ఎత్తిరి గాని యేసు దాగి దేవాలయములో నుండి బయటికి వెళ్లిపోయెను॥ (యోహాను 8:58,59). తరువాత యేసు మరల దేవాలయములో బోధించుచు, "నేనును తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను. యూదులు ఆయనను కొట్ట వలెనని మరల రాళ్లు చేతపట్టు కొనిరి". "వారు మరల ఆయనను పట్టుకొన చూచిరి గాని ఆయన వారి చేతి నుండి తప్పించుకొని పోయెను" (యోహాను 10:30,31; 39). ఆయన గడియ రాక ముందు ఆయనను పట్టుకొనడానికి వారెంత ప్రయత్నించినను ప్రతిసారి వారు విఫలులయ్యారు.

యేసుప్రభువు యొక్క ప్రాణం తీయడానికి ఏ మనుష్యునికి –పరిసయ్యునికి, శాస్త్రునికి, ప్రధాన యాజకునికి, రాజుకు కూడ ఏ విధమైన శక్తి లేదు. యేసు తన్ను తానే మరణానికి అప్పగించుకొన్నారు. "నేను మరల దాని తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసుకొనుటకును నాకు అధికారము కలదు; నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితినని" ఆయన చెప్పారు (యోహాను 10:17, 18).

యేసుప్రభువు తన గడియ వచ్చినప్పుడు దుష్టులాయనను పట్టుకొన నిచ్చారు. వారాయనను పట్టుకొనబోవుచుండగా శిష్యులలో ఒకడు ఆయనను రక్షించాలని ప్రయత్నించాడు. పేతురు కత్తిదూసి ప్రధాన యాజకుని దాసుని కొట్టి వాని చెవి తెగ నరికాడు. "యేసు –నీ కత్తి నీవరలో తిరిగిపెట్టుము; కత్తిపట్టుకొను వారందరు కత్తి చేతనే నశింతురు. ఈ సమయమున నేను నాతండ్రిని వేడుకొనలేననియు,

వేడుకొనినయెడల ఆయన పండ్రెండు సేనా వ్యూహముల కంటె ఎక్కువ మంది దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొనుచున్నావా? నేను వేడుకొనిన యెడల ఈలాగు జరుగవలెనను లేఖనము ఏలాగు నెరవేరునని అతనితో చెప్పెను" (మత్తయి 26:52-54). యేసు గనుక ప్రార్థించి యుంటే ఆయనను విడిపించానికి తండ్రియైన దేవుడు 72 వేలమంది దూతలను పంపించి యుండును. అయితే ఆయన అట్టి సహాయమునడుగ లేదు. సరిగదా ఆయన వాని చెవిముట్టి బాగు చేసారు (లూకా 22:51).

రోమా ప్రభుత్వ గవర్నరుకు కూడ యేసుపై ఏవిధమైన శక్తి లేనేలేదు. పిలాతు యేసును ప్రశ్నించినప్పుడాయన, "నారాజ్యము ఈలోక సంబంధమైనది కాదు; నారాజ్యము ఈలోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడ కుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నారాజ్యము ఇహసంబంధమైనది కాదనెను" (యోహాను18:36). మరల పిలాతు, నిన్ను విడుదల చేయుటకు లేక సిలువ వేయుటకు నాకు అధికారము కలదని నీ వెరుగువా? అని ఆయనతో అనగా, "అందుకు యేసు పై నుండి నీకు ఇయ్యబడి యుంటేనే తప్ప నా మీద నీకు ఏ అధికారము ఉండదు అనెను" (యోహాను 19:10, 11). క్రీస్తు కంటె ఏమానవుడు, ఏ అధిపతి శక్తి మంతుడుకాడు.

యేసుప్రభువు దేవుని కుమారుడై యుండియు సమయము వచ్చినప్పుడు తనంతట తానే తన ప్రాణాన్ని సిలువపై మనకొరకు బలియిచ్చారు. ఆయన దేవుడై యుండియు మనుజావతారుడు గనుక సహజంగా మరణించడానికి ఇష్టపడి యుండ లేదు. కాని తండ్రి చిత్తమును పూర్తిగా నెరవేర్చడానికి ఆయన సిలువను సహించి మరణించి తిరిగి లేచారు. ఇప్పుడు మనమాయన నామ మందు విశ్వాసముంచి ఆయనకు సంపూర్తిగా మనం లోబడితే పాపముల నుండి ఆయన మనలను రక్షిస్తారు, నీవు రక్షింప బడగోరుచున్నావా ?

## పెద్దలు పరిచారకులు, బోధకుల భార్యలు
## (Wives of Elders, Deacons and Preachers)

ఒక మనుష్యుని భార్య వలన అతడు పెద్దగా గాని, పరిచారకునిగా గాని బోధకునిగా గాని అనర్హుడు కావచ్చును. నిజానికి ఒకడు మంచి క్రైస్తవ జీవితాన్ని

జీవించుటకు అతని భార్యయే అటంకము కావచ్చును. ఆమె యొక్క పాత్ర చాల ప్రాముఖ్యము ఏలయనగా పెద్దల యొక్కయు పరిచారకుల యొక్కయు అర్హతలను గూర్చి చెప్పిన తరువాత "అటువలె పరిచర్య చేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పని వారును మితానుభవము గలవారును అన్ని విషయములలో నమ్మకమైనవారునై యుండవలెనని" అపొ.పౌలు చెప్పాడు (1తిమో 3:11). ఇక్కడ నాలుగే అర్హతలు చెప్పబడినను అవి చాల ప్రాముఖ్యము. వాటిని జాగ్రత్తగా గమనింతము.

1. మాన్యులై యుండాలి :

ఈ అర్హత పెద్దలకు, పరిచారకులకు వారి భార్యలకు అవసరము. యిది చాల ప్రాముఖ్యమని అపొ. పౌలు భావించాడు. దురుసుతనము, నోటి మాంద్యము, బుద్ధి మాంద్యము గల వారు పెద్దల యొక్కయు పరిచారకుల యొక్కయు భార్యలుగా యుండతగరు. పెద్దలు, పరిచారకుల భార్యలు వినోదమున కనర్హులని పౌలు చెప్పలేదు గాని వారు తీవ్ర బుద్ధిగలిగి, ఆలోచనాపరులై, యితరులను గూర్చిన ఆసక్తి గలవారై యుండి వారి ప్రవర్తన వలన యితరుల మెప్పును పొందదగిన వారై యుండవలెను.

కొండెములు చెప్పువారు కాకూడదు:

పురుషులకంటె స్త్రీలు కొండెములు చెప్పటకిష్టపడుదురనేది సహజ భావము. యిది నిజమైనను కాకపోయినను, ప్రతి వాడు ఈ విషయమై తన స్వంత అభిప్రాయము కలిగియుండును. ఈ ప్రశ్నను తర్కించుట మన అంశము కాదు. అయినను అపవాదులను చెప్పుకొనుట మంచిది కాదు, అపవాదులను చెప్పువాడు సంఘమునకు గొప్ప హాని కలుగజేయును. పెద్ద యొక్క భార్య విషయంలో యిది మరింత సత్యము. అలాగే పరిచారకులు, బోధకుల భార్యల విషయంలో కూడ యిది సత్యము .

మన అభిప్రాయములు మంచివే అయినను, మనకు తెలిసిన అమాయక వాస్తవములను యితరులకు వల్లించకపోవుట మంచిది. అవి ఒకరి నుండి మరొకరికి పాకే సరికి, వాస్తవాలు వక్రీకరించబడి కీడు సంభవించును. కల్పితములను ప్రసారము చేయు వారిని ప్రజలు అసహ్యించుకొంటారు. పౌలు పేతురు కూడ వదరు బోతులను నిశితంగా ఖండించారు (2 థెస్స 3:11; 1 తిమో 5:13; 1పేతురు 4:15). "నీ ప్రజలలో కొండెము లాడుచు ఇంటింటికి తిరుగ కూడదు" అని మోషే కూడ ఖండించాడు (లేవి 19:16).

మితానుభవము గలిగియుండాలి:

పురుషులు, స్త్రీలు అందరు తమ అలవాట్లలో పరిమితి గలిగియుండాలి.,

యిది పెద్దల, పరిచారకుల, ప్రతివాని జీవితంలో ప్రతి నిమిషం యథార్థం. త్రమ అలవాట్లలో పరిమితిలేని వారు తమకు తామేగాక సంఘమునకు కూడ హాని కలుగజేతురు. అట్టివారి వలన సంఘాభి వృద్ధి కుంటుపడును.

**అన్ని విషయములలో నమ్మకము కలిగి యుండాలి:**

పెద్దలు, పరిచారకులు అన్ని విషయములలో ఎట్లు నమ్మకము కలిగి యుండాలో అట్లే వారి భార్యలు కూడను. సంఘ సభ్యుడెవడైనా అపనమ్మకముగా యుంటే సంఘము దెబ్బతింటాది. అయితే సంఘనాయకులు గాని,వారి భార్యలు గాని అపనమ్మకముగా యుంటే అది మరింత పెద్ద దెబ్బయగును.

ప్రతి మంచి మనుష్యుని వెనుక ఒక మంచి స్త్రీ యుండునని చెప్పుకొంటాము. ఆమె తల్లిగాని, సోదరిగాని, భార్యగాని కావచ్చును. అయితే ఒకని భార్యయే ఆటంకముగా యుంటే ఎవడును మంచిపని చేయలేడు. ఒక గుదిబండవలె ఆమె అతనిని దిగజార్చును. అది అట్లుండగా తమ భార్యల వలన ఉన్నత స్థితికి చేరుకొనిన సాధారణ పురుషులు న్నారు. తమ భర్తలు మంచి బోధకులు గాను, పెద్దలు పరిచారకులు గాను తయారు కాగల్గునట్లు భార్యలు గొప్పగా సహాయ పడగలరు. భార్యలు తమ జీవితంలో జాగ్రత్తగా లేని యెడల, వారి సంభాషణ సరిగా లేనియెడల తమ ప్రయో జనమును బొత్తిగా పాడు చేయుదురు. కొన్ని గృహాలను దర్శించునప్పుడు అందలి భార్యలు ఎడతెరిపి లేకుండా మాట్లాడు దురు. అదుపు లేకుండా మాట్లాడే స్త్రీ తన భర్తకు గొప్పహాని కలుగజేయును.

పెద్ద యొక్కయు, పరిచారకుని యొక్కయు, బోధకుని యొక్కయు భార్య మంచి మాదిరి నెలకొల్పవలెను. ఆమె అన్ని తరగతుల ప్రజలకు మంచి మాదిరిగా యుండవలెను. యిది చాల ప్రాముఖ్యము. ఒకడు పెద్దగా ఏర్పరచబడక ముందు సంఘము అతని భార్య యొక్క గుణగుణాలను కూడ పరిశీలించుట మంచిది. పరిచారకుని విషయంలో కూడ యిది సత్యము. ఒక స్థానిక సంఘము ఎవరినైనా బోధకునిగా ఏర్పాటు చేసికొనకముందు అతని భార్యతో కూడ ముందు మాట్లాడుదురు. ఆమె ఎట్టిదో వారు తెలిసికొనగోరుదురు. భార్య విద్యాహీనురాలైనా, మొరటు మనిషైనా, ప్రవర్తన సరిగా లేకపోయినా బోధకుడు సరిగ పనిచేయలేడు.

ప్రతి క్రైస్తవ స్త్రీ తన భర్తకు నమ్మకమైన సహాయముగా యుండాలి. కొన్ని సందర్భాల్లో ఆమెయే అభ్యంతర కారణ మగును. యిది విచారకరము. పెద్దలు, పరిచారకులుగా ఏర్పరచబడే వారి

భార్యలను సంఘము ముందు పరిశీలించి వారిని తెలిసికోవాలి. తమ భర్తలు చేయ బోవు పని యొక్క తీవ్రతను వారు తెలిసి కొనియుండాలి. భార్య యొక్క ప్రవర్తనను బట్టి ఒకడు పెద్దగా గాని, పరిచారకునిగా గాని, బోధకునిగా గాని ఉండుటకు తన అర్హతను కోల్పో వచ్చును. జ్ఞానయొక్తమైన సలహాలను పాటించని స్త్రీ తన భర్త యొక్క పనిని నాశనం చేయును. అందువలననే ప్రభువు పని యొక్క బాధ్యతను ఒకనికి అప్పగింపక ముందు అతని భార్య యొక్క లక్షణాలను ఎరుగుట శ్రేష్టము.

– L.R. విల్సన్

# 1 కొరింథీ 13లో వర్ణించ బడిన దేవుని ప్రేమ

## (The Love of God Described in Ist Cor 13)

పరమందొక దేవుడున్నారు ! అయన ఎట్లుంటారు? దేవుడు ప్రేమయై యున్నాడని ఒక లేఖనాన్ని చూచాము (1యోహాను 4:8). దేవుని ప్రేమను వర్ణించాము. దానికి పొడవు, వెడల్పు, లోతు, ఎత్తు యున్నవి, దేవునిని అర్ధంచేసి కొనడానికి అట్లు వర్ణించాము, ఏలయ నగా దేవుడు ప్రేమయై యున్నాడు. మనము ప్రేమను అర్థంచేసికొంటే దేవుని అర్థం చేసికొనగలము.

వాక్యములో వర్ణించబడిన దేవుని ప్రేమ:

1 కొరింథీ 13:4-8లో అపో. పౌలు నిర్వచించిన దేవుని ప్రేమను గూర్చి ఇప్పుడు తెలిసికొందాము. ఈ లేఖన భాగము యొక్క విశ్లేషణ వలన ప్రేమయై యున్న దేవుని గ్రహించుకొనుటకు మనకు వీలవుతాది. "ప్రేమ దీర్ఘకాలము సహిం చును, దయచూపించును. ప్రేమ మత్స రపడదు; ప్రేమడంబముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు, అమర్యాదగా నడువదు, స్వప్రయోజ నమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు, దుర్నీతి విష యమై సంతోషపడక సత్యమునందు సంతో షించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును, ప్రేమశాశ్వాత కాలముండును.

ప్రేమ సహించును :

ప్రేమ యొక్క లక్షణములను ఒక్కొక్క దానిని పరీక్షింతము. ప్రేమ సహించునను వాస్తవాన్ని అందరు ఎరిగి యున్నదే. తల్లి బిడ్డలకు జన్మనిచ్చుటకు సహించు కొంటాది. వారిని పెంచుటలో పోషించు టలో సహించుకొంటాది. ప్రియురాలు తన ప్రేమికుని కొరకు సహించుకొంటాది.

క్రీస్తుద్వారా దేవుడు మనకొరకు సహించుకొన్నారు. "క్రీస్తుకూడ మీ కొరకు బాధపడి మీరు తన అడుగు జాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను" (1 పేతురు 2:21). ప్రేమ సహించుటయేకాదు, ప్రేమ దీర్ఘకాలము సహించునని అపో. పౌలు చెప్పాడు "యెహోవా దీర్ఘశాంతుడని" సంఖ్యా 14:18 చెప్పుచున్నది. "యెహోవా దయా దాక్షిణ్య పూర్ణుడు, దీర్ఘశాంతుడు కృపా సమృద్ధి గలవాడు. మన పాపములను బట్టి మనకు ప్రతిఫల మియ్య లేదు, మనదోషములను బట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు" అని కీర్తన 103:8-10 చెప్పుచున్నది. దేవుడు మనలను ప్రేమించుచున్నారు గనుక మనము పాపము చేసినప్పుడు ఆయన బాధనొందును. అయినను ఆయన దీర్ఘశాంతుడు, కృపాసమృద్ధి గలవాడు. రూతు యెడల బోయజు దయచూపించాడు. ఆమె పరగ ఏరుకొనునప్పుడు ఆమె కొరకు పిడికెళ్లు పడ వేయుడని తన పరివారితో అతడు చెప్పాడు. బాలుడైన మోషే యొక్క ఏడ్పును బట్టి ఫరోకుమార్తె అతనిపై జాలిగొనెను. అయితే ఈలోకంలో యున్న జాలిగల వారందరికంటె దేవుడు చాల జాలిగల వాడు.

**ప్రేమదయ చూపించును :**

ప్రేమ ఎవరి యెడల మత్సర పడదు. ఈర్ష్య చూపించదు. ఆయనను అసహ్యించుకొను వారిని సయితము ఆయన ప్రేమించును. దేవుడు లేడని వాదించు వారిని సయితము ఆయన ప్రేమించును, వారి యెడల జాలిగొనును.

**ప్రేమ సాత్వికము గలది :**

ప్రేమ ఉప్పొంగదు, అమర్యాదగా నడువదు. మనం ప్రార్ధించునప్పుడు గాని, ధర్మము చేయునప్పుడు గాని మన ముందర బూర ఊదింపకూడదు. ఉపవాసము ఉంటే మనుష్యులకు గాక, దేవునికి అది కనబడాలి. మంచిని జరిగించుటకు ప్రేమ బయలుదేరినప్పుడు అది డంబముగా ప్రవర్తింపదు, ఉప్పొంగదు, సాత్వికముతో పనిచేయును. క్రీస్తు యొక్క మరణములో దేవుడు తన్నుతాను తగ్గించుకొని ఆయనను విడిపించుటకు తన శక్తిని ప్రదర్శించ లేదు ఏలయనగా ఆయన మనలను ప్రేమించారు. యిది ప్రేమయైయున్న దేవుని నిజలక్షణము.

**ప్రేమ కొనసాగుచుయుండును:**

ప్రేమ అమర్యాదగా నడువదు. అంటే, అది ఎల్లవేళలా వినయము, విధేయత కలిగి యుండును. మర్యాదగా ప్రవర్తించును ప్రేమించు మనుష్యుని యొక్క ప్రాధమిక లక్షణం యిది. ప్రేమించు మనుష్యుడు అన్నిటిని ప్రేమించును. ప్రకృతిని, పశువులను, పక్షులను, మానవుని ప్రేమించును. అందువలన అందరు

అతని ప్రేమిస్తారు. దేవుడు తన సృష్టి నంతటిని ప్రేమిస్తు దాని యందు ఆనందిస్తారు. "లోకము యెహోవా కృపతో నిండి యున్నది" యని కీర్తన 33:5 చెప్పుచున్నది.

**ప్రేమ నిస్వార్థమైనది :**

ప్రేమ స్వప్రయోజనమును విచారించుకొనదు. మనం ఆయన శిష్యులుగా యుండగోరితే ప్రతి దినము "తన్ను తాను ఉపేక్షించు కొనవలెనని" క్రీస్తు బోధించారు. స్వార్థపరులను, అహంకారులను ఎవరు ప్రేమించరు, సరిగదా ద్వేషిస్తారు. యితరులను గూర్చి ఆలోచిస్తు వారి కొరకు కృషిచేయు వారిని నిజముగా ప్రేమిస్తారు. దూతలతోను భక్తులతోను ఆరాధింపబడు నిమిత్తము దేవుడు స్వార్థపరుడై పరలోకమునకే పరిమితి కాలేదు. ఆయన ఈ లోకమును మానవుని సృజించి, మానవునిలో తన దైన దైవిక భాగాన్ని కొంత ఉంచారు. మనం ఆయనను వెదకికను గొనునట్లు అట్లు చేసారు. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మన మాయనయందు బ్రదుకుచున్నాము. చలించుచున్నాము, ఉనికిని కలిగి యున్నాము. అందువలన దేవుడు సరదాగా తన సింహాసనము మీదనే కూర్చొని యుండ లేదు గాని ఆయన మనందరిని గూర్చి చింతించుచు మన హృదయ కోరికలను, తలంపులను ఎరిగి యున్నారు. జీవ గ్రంథ ములో మనందరి క్రియల రికార్డును ఆయన భద్రపరచుచున్నారు. పరలోకములో మనం ఆయనను ప్రేమించుచు ఆయన ముఖ దర్శనము చేతుమని ప్రకటన 22:3 చెప్పుచున్నది. గనుక పరలోకములో కూడ మనం యితరుల కొరకు పనిచేయుచుందుము. గనుక "ప్రభువా, నా కొరకు కాదుగాని యితరుల కొరకు నీవలే జీవించుటకు నాకు సహాయము చేయు మని" మనం అనుదినము ప్రార్థించాలి.

**ప్రేమ త్వరగా కోపపడదు:**

ప్రేమ తర్వగా కోపపడదు అంటే ప్రేమ అసలు కోపపడదని కాదు. ప్రేమ కోపడునుగాని, త్వరగా కోపడదు. దేవుని ప్రేమ చాల గొప్పది. ఆయన దీర్ఘశాంతుడు, దయగలవాడు. అయినను, అన్యదేవతలకు ధూపార్పణము చేయుచు "మీచేతి క్రియల చేత నాకు కోపము పుట్టించుచున్నారు" అని యిర్మియా 44:8లో ఆయన చెప్పుచున్నారు, "ప్రతి మనుష్యుడు కోపించుటకు నిదానించువాడై యుండవలెనని యాకోబు 1:19 చెప్పుచున్నది. మరియు" సూర్యుడస్తమించు వరకు మీకోపము నిలిచి యుండ రాదని" ఎఫెసీ 4:26 చెప్పుచున్నది. దేవుడు దీనిని మన నుండి కోరుచున్నట్ల యితే కోపించుటకు ఆయన మరింత నిదానించువాడై యుండవలెను గదా.

**అన్నింటిలోను ప్రేమమంచినే కనుగొనును:**

ప్రేమ అపకారమును మనస్సులో ఉంచుకొనదు. ప్రేమించువారు అందరిలోను ఏదో కొంతమంచిని చూస్తారు. దుర్మార్గులు అన్నిటిలోను, దుర్మార్గతనే చూస్తారు. మనుష్యులందరు చెడ్డవారేయని కొందరు అనుకొంటారు గాని "దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అదిచాల మంచిదిగా యుండెను" అని ఆదికాండము 1:31 చెప్పుచున్నది.

**సత్యమునందు సంతోషించును:**

ప్రేమ దుర్నీతి విషయమై సంతోషడక, సత్యమునందు సంతోషించును. మొదటిగా సత్యము సంతోషించునను సంగతిని మనం గమనించాలి. ప్రేమించువారు నిజంగా సంతోషభరితులు. అన్నిటి కంటె గొప్ప దైన దేవుని ప్రేమను బట్టి దూతలు, పరిశుద్ధులు ఆయన యెదుట సాగిల పడి స్తోత్రగానముచేతురు. ఎందువలన? వారు సంతోషముగా యున్నందువలన. ఒక్కొ సారి పాపములో యున్నవాడు సంతోషించుచున్నట్లగుపడును. పాపములో కొంత ఆనందమున్నది. అయితే పాప భోగము అల్ప కాలమేయని హెబ్రీ 11:25 చెప్పుచున్నది. పాపములో స్వల్ప ఆనందమున్నను, క్రైస్తవుడు దానిని నిరాకరించును. యేసును వెంబడించువాడు అనుదినము తన్నుతాను ఉపేక్షించుకోవాలని ఆయన చెప్పారు (లూకా 9:23). "క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువ వేసియున్నారని" గలతీ 5:24 చెప్పుచున్నది. చెడ్డదానిని అసహ్యించుకొనుటకు క్రైస్తవుడు ఎల్లవేళల నేర్చు కొనును (రోమా 12:9). గనుక నిజ క్రైస్తవునికి దుర్నీతియందును, పాపమునందును యేమీ సంతోషము లేదు. గాని అతడు సత్యమునందు సంతోషించును. క్రైస్తవుడు చెప్పనశక్యమును, మహిమాయుక్తమునైన సంతోషము గలవాడై యున్నాడని 1పేతురు 1:8 చెప్పుచున్నది. "నీసన్నిధిని సంపూర్ణసంతోషము కలదు. నీకుడిచేతిలో నిత్యము సుఖములు కలవు" అని కీర్తనలు 16:11లో వ్రాయబడియున్నది. ఈలోకంలో మన జీవితం అంతమయిన తరువాత మనం దేవుని యొక్క సంతోషములో ప్రవేశిస్తామని మత్తయి 25:21 చెప్పుచున్నది.

ప్రేమ యొక్క అత్యున్నత స్థితిని చెబుతు పౌలు, "ప్రేమఅన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును" అని చెప్పాడు (1కొరింథీ 13:7).

**అన్నిటికి తాళుకొనును:**

దేవుడు మోషేద్వారా ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించి బయటకు తీసికొని వచ్చినపుడు

వారు పాపము చేసారు, ఐగుప్తుకు తిరిగి వెళ్లిపోదలచారు విగ్రహముల నారాధించారు. సణిగారు, కానాను దేశమును వారు జయిస్తామని నమ్మలేదు. అయినను పాలిచ్చిపెంచెడు తండ్రి పసిపిల్లలను మోయునట్లు దేవుడు వారిని తన రొమ్మున మోసారు (సంఖ్యా 11:12). "నిశ్చయముగా అయన మన రోగములను భరించెను, మన వ్యసనములను వహించెను" (యెష 53:4). "క్రీస్తు అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అప్పగింపబడెనని" హెబ్రీ 9:28 చెప్పుచున్నది. మనము ఒకని భారములను ఒకడు భరించి యీలాగు క్రీస్తునియమమును పూర్తిగానెరవేర్చ బాధ్యులమై యున్నాము (గలతీ 6:2).

**అన్నిటిని నమ్మును:**

ప్రేమ భరించడమే కాదు, అది అన్నిటినినమ్మును. యిది దేవుని యొక్క యదార్థతను బైబిలు సూచించుచున్నది. "నాదేవుడైన యెహోవా నీతో కూడ నుండును... అయన నిన్ను ఎంత మాత్రమును విడువక యుండును" అని 1 దినవృ 28:20 చెప్పుచున్నది. "ప్రభువు తన భక్తులను విడువడు. వారెన్నటెన్నటికిని కాపాడబడుదురు" అని కీర్తన 37:28 చెప్పుచున్నది. ప్రభువు మనయందు నమ్మిక కలిగియున్నారు. మరియు ప్రేమద్వారా అయన మనలను విమోచించునని ఎరిగి యున్నారు. దేవుని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగునని రోమా 8:28 చెప్పుచున్నది.

**అన్నిటిని సహించును:**

ప్రేమ నిరీక్షించును, అన్నిటిని సహించును దేవుని కృప నిత్యము వుండును (కీర్తన 52:1). "యెహోవా దయాళుడు అయన కృపనిత్యముండును. ఆయన సత్యము తరతరములుండును" అని కీర్తన 100:5లో చెప్పబడినది, క్రీస్తు తన యెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి దేవుని సింహాసనము యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు" (హెబ్రీ 12:2).

**ప్రేమశాశ్వత కాలముండును:**

ప్రేమ యొక్క శిఖరాగ్రముగా ప్రేమ శాశ్వతకాలముండునని అపొ. పౌలు చెప్పాడు (1కొరింథీ 13:8). ఈ లోకారంభము నుండి దేవుడు మానవుని ప్రేమించారు, నిత్యము అయన ప్రేమించుచు యుంటారు. మనము దాని లోతును కొలువలేము గాని ఆయనకు ఎంతో కృతజ్ఞతకలిగి యుండాలి. దేవుని ప్రేమ ఎన్నడు ఎడబాయలేదు, ఎన్నడుఎడబాయదు. అయన గొప్ప ప్రేమను బట్టి మనలను విమోచించెదనని ఆది నుండియు దేవుడు ఎరిగి యున్నారు. పాపియైన మానవుడు తన ఆత్మ యొక్క సేదను తీర్చుకొనుటకు దేవుని ప్రేమ గొప్ప నీటి ఊటగా యున్నది. శ్రమలలో అయన ప్రేమమనకు ఆశ్రయ

దుర్గమై యున్నది. శోధనలలో అది మనకు ఆశాకిరణమై యున్నది. మరణంలో మధురమైన నిర్ధారణ యైయున్నది. పరలోకంలో దానిని పూర్తిగా గ్రహించు కొందుము. అది విమోచింపబడిన వారి నిత్య ఆనందగానము. ఆశ్చర్యకరమైన తనగొప్ప ప్రేమకు దేవునికి స్తోత్రములు! దేవుడు ప్రేమయై యున్నాడు!!.

**స్త్రీల విభాగము :**

## నోవహు భార్య - స్థిరమైన సాటి
## (Mrs. Noaha Steadfast Helpmeet)

**ఆదికాండము 6:18 :**

దేవుడు పరిపూర్ణలోకమును సృజించారు గాన్ని అయన బిడ్డలు దురదృష్టవశత్తు సాతాను మాటలను విన్నారు. దేవుడు లోకమునంతా పరిశీలించిన తరువాత తన హృదయములోనొచ్చు కొన్నారు. "నరుల చెడు తనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవాచూచెను" (ఆదికా 6:5). పరిపూర్ణముగా చేయబడిన లోకమంతా ఇంచుమించు రెండు వేలసంవత్సరములలో దుష్టత్వముతో నిండి పోయెను. అట్టి పరిస్థితిని బట్టిదేవుడు చింతించి భూమిపై నున్న జీవరాసులన్నిటిని నాశనము చేతునని నిశ్చయించుకొనెను. "అయితే నోవహు యెహెూవాదృష్టి యందు కృపపొందినవాడాయెను" (ఆదికా 6:8). అతడు నీతిగల జీవితమును జీవించెను. లేఖనములలో చెప్పబడకపోయినను నోవహు భార్య కూడ నీతిగ జీవించెను ఏలయనగా ఆదికాండము 6:18 లో దేవుడు "నీతో నా నింబంధన స్థిరపరచుదును. నీవును నీతోకూడ నీకుమారులును నీ భార్యయు నీకోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను" అని నోవహుతో చెప్పెను. నోవహు నిర్మించిన ఓడలోనికి అనీతి మంతులనెవరినీ దేవుడు అనుమతినియ్యలేదు. నోవహు, అతని కుటుంబము నీతిమంతులు.

**ఆదికాండము 7:7-13 :**

అదుష్టజనాంగమునకు నీతిని ప్రకటిస్తు నోవహు ఓడను నిర్మించెను. ఆఓడ 450 అడుగుల పొడవు, 75 అడుగుల వెడల్పును, 45 అడుగుల ఎత్తును గలదై యుండెను దానికి ఒక

గుమ్మము, ఒక కిటికీ మాత్రమే యుండె ను. ఆఓడ అంతయు మూడు అంతస్తులుగా నిర్మించబడెను. ఆ ఓడలో వారు కాలము గడుపు సమయమునకు కావలసిన నానావిధ ఆహారపదార్థములను కూర్చు కొనవలెనని దేవుడు నోవహుకు చెప్పెను. ఆయాహారమును తనకు, తనతో కూడ ఓడ లోపలనున్న జంతువులకు అతడు సమకూర్చెను (ఆదికా 6:15-22). చివరిగా 120 సంవత్సరముల తరువాత జంతువులన్నిటిని ఓడలోనికి సమకూర్చ వలెనని దేవుడు అతనికి చెప్పెను. పవిత్ర జంతువులలో ప్రతి జాతి పోతులు ఏడును, పెంటులును ఏడును పవిత్రములుకాని జంతువులలో ప్రతిజాతిపోతును పెంటియు రెండును, ఆకాశపక్షులలో ప్రతి జాతి మగవి యేడును ఆడువి యేడును దేవుడు చెప్పినట్లు నోవహుసమకూర్చెను (ఆదికా 7:2-3). మరియు నోవహును, అతని భార్యయు, ముగ్గురు కుమారులు, ముగ్గురు కోడండ్రును ఆ ఓడలోనికి ప్రవేశించిరి. దేవుడు దాని ద్వారమును మూసివేసెను. ఏడు దినములు తరువాత భూమిమీద వర్షముకురియ నారంభించెను. నలుబది దివారాత్రములు వర్షము కురిసెను. నోవహు, అతని భార్య, షేము, హాము, యాపెతులు వారి భార్యలు ఒక సంవత్సరముమట్టుకు ఆ ఓడలో నివసించిరి. ఆ జంతువులన్నిటితో కలిసి ఒక సంవత్సరము మట్టుకు ఓడలో నివసించుట ఎట్లుండునో ఆలోచించు. ఒక సంవత్సరము మట్టుకు నోవహు అతని భార్య ఆజంతువులను పోషించుచు, ఆఓడను శుభ్రపరచుచు యుండిరి. ఒక సంవత్సరము మట్టుకు 8 ప్రశస్త ఆత్మలు (వ్యక్తులు) ఆ ఓడలో కాలము గడిపిరి.

**ఆదికాండము 8:16-22:**

ఒక సంవత్సరము గతించిన తరువాత నీళ్లు భూమిమీద నుండి యింకిపోయెను. "అప్పుడు దేవుడు నీవును నీతో కూడ నీభార్యయు నీకుమారులును నీ కోడండ్రును ఓడలో నుండి బయటికి రండి యని" చెప్పెను (ఆదికా 8:16). నోవహు కుటుంబమును జంతువులు పక్షులు అన్నియు ఓడలో నుండి బయటికివచ్చెను. ఓడలోనుండి బయటికి రాగానే నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి మొదట దేవుని నారాధించెను. భూమి అంతయు నాశనముకాగా ఎనిమంది మాత్రమే రక్షింపబడిరి. పక్షులేమి, మృగము లేమి భూమి మీద ప్రాకు పురుగులేమి భూమి మీదసంచరించు సమస్త శరీరము లేమి సమస్త నరులేమి ఆజల ప్రళయములో నశించిరి. నాసికారంధ్రములలో జీవాత్మ సంబంధమైన ఊపిరి గల వన్నియు చనిపోయెను (ఆదికా 7:1-23; 1పేతురు 3:21).

**నేర్చుకొనదగిన సూత్రములు :**

హవ్వ జీవము గల ప్రతి వానికిని

తల్లి (ఆదికా 3:20). దేవుడు సృజించిన ఆదాము హవ్వల ద్వారా మానవజాతి అంతయు ఉద్భవించినది. శారా జనములకు తల్లి యనబడెను (ఆదికా 7:16). జలప్రళయము తరువాత యున్న మానవాళి కంతకు నోవహు భార్య తల్లియగును. ఏలయనగా ఆమె యొక్క సంతతి ద్వారానే భూజనాంగములు కలిగెను. దేవుని సంకల్పములో అట్టిస్త్రీ కుండవలసిన లక్షణములేమిటి? దిగువ కొన్ని లక్షణములను గమనింతము.

**నోవహు భార్య సృష్టి కర్తయైన దేవుని యందు విశ్వాసముంచెను:**

లోకస్తులు అనుకొనే రీతిగా గాక ఒకే ఒక్క దేవుడున్నాడు. కొన్ని మతములు అనేక దేవుండ్లున్నారని, బైబిలు సూచించు దేవుడు కూడ వారిలో ఒకరని చెబుతారు. ఏథెన్సు పట్టణస్తుల ఈ అభిప్రాయాన్ని పౌలు అక్కడకు వెళ్లినప్పుడు కనుగొన్నాడు. వారు తెలియబడని దేవునికి ఒక బలిపీఠము కూడ నిర్మించారు (అపొ.కా. 17: 22 -27). వారు తెలియక ఆరాధించు దేవుడే నిజమైన ఏకైకదేవుడని పౌలు వారికి బోధించాడు. "అందరికిని తండ్రియైన దేవుడు ఒక్కడే ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి, అందరిలో ఉన్నాడు" (ఎఫెసీ 4:6). ఒకే ఒక్క దేవుడున్నాడు. ఆయన నుండి సమస్తము కలిగెను (1 కొరింథీ 8:6). అద్వితీయ సత్యదేవుడు ఒకే ఒక్కడున్నాడని యేసు పలికెను (యోహాను 17:3). అట్టి దేవుని నోవహు భార్య ఎరిగి యుండెను. భూమిని జలప్రళయము ద్వారా నాశనము చేయబోవుచున్నానని దేవుడు చెప్పినప్పుడు నోవహు భార్య దానిని విశ్వసించెను. ఓడలో ప్రవేశించిన వారిని రక్షిస్తా నని దేవుడు చెప్పినప్పుడు, దేవుడు చెప్పినది నెరవేరుస్తాడని ఆమెనమ్మెను.

నోవహుభార్య యెరిగినట్లు నిజ దేవుని గూర్చిన అవగాహన నీకున్నదా? దేవుడు తన వాగ్దానములనన్నిటిని నెరవేర్చునని నీవు నమ్ముచున్నావా? విధేయులను రక్షించి, అవిధేయులను శిక్షించే శక్తి దేవునికున్నదని నీవు గ్రహించుచున్నావా?

**నోవహు భార్య యొక్క విశ్వాసము గొప్పది:**

దేవుని యందు ప్రగాఢమైన విశ్వాసము గల వ్యక్తి మాత్రమే తన బంధుమిత్రులను ఆస్థిని విడిచిపెట్టి, తన సమస్తము నాశనము కాబోవుచున్నదని ఎరిగి యుండియు, నీటిపై తేలు ఒక జంతుశాలలో ప్రవేశించగలదు. సృష్టికర్తయైన దేవునిపై ఆ విశ్వాసము ఆధారపడి యున్నది. విశ్వాసవీరులను మనము కనుగొన గలము. నోవహు పేరు కూడ అందులో చెప్పబడెను. అతని సహచరి గనుక అతని భార్యను కూడ మనం అందులో చేర్చవచ్చును. "విశ్వాసమ

ుునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వ రూపమును అదృశ్యమైనవి యున్నవను టకు రుజువునైయున్నదని" హెబ్రీ 11:1 చెప్పుచున్నది. దేవుడిచ్చిన సాక్ష్య ములో బయలు పరచబడిన సత్యములను అంగీక రించుట విశ్వాసమగును. ఒకడు చూడ గలిగిన దానిపై అది ఆధారపడలేదు. తన పై గాక దేవునిపైనను, క్రీస్తుపైనను ఆధారపడునది నిజమైన విశ్వాసము. నోవహు భార్య యొక్క క్రియలలో కనబడు నది ఈ విశ్వాసమే.

దేవుని యందు విశ్వాసము మన రక్షణలో ఒక భాగమైయున్నది (రోమా 10:17). లేఖనములు చదువుట ద్వారా మన విశ్వాసము బలపడును (2 తిమో 2:15). బలమైన విశ్వాసము వలన అనుదినము కలుగు శోధనలను, బాధలను జయించి దేవునికి దగ్గిరగా చేరు కోగలము (1పేతురు 1:7-9).

నోవహు భార్యలాంటి విశ్వాసము నీకున్నదా? విశ్వాస వనితల ప్రక్కన నీ పేరు కూడ కనబడగలదా? అట్టి విశ్వాసము నీకున్నదా?

**నోవహు భార్య అతనికి సాటియైన సహాయముగా యుండెను:**

ఆదిలో దేవుడు పరిపూర్ణలోకమును సృజించెను. ఆదాము జంతువులన్నిటికి పేర్లు పెట్టిన తరువాత దేవుడతనికి సాటియైన సహాయమునను(గహించెను (ఆదికా 2:20). ఆదాము యొక్క ప్రక్కటెము కలలో నుండి దేవుడతనికి జీవిత భాగ స్వామిని, హవ్వను సృజించి యిచ్చెను.

నోవహు భార్య అతనికి సాటి యైన సహాయకారిగా యుండెను. ఓడను నిర్మించుటలో ఆమె అతనికి సహాయపడి యుండెను. ఓడలో ఆహార పదార్థము లను కావలసిన సామగ్రిని సమకూర్చు టకు ఆమె సహాయపడెను. వారు ఓడలో యున్న సంవత్సరకాల మంతయు తమ తో యున్న పశువులను పోషించి, అస్థల మును శుభ్రపరచుటలో ఆమె తప్పక సహాయపడి యుండెను. ఆమె తన భర్తతో కలసి చేసిన పనులన్నిటిని గూర్చి మనకు తెలియదు. గాని తన భర్తకు అన్నివిధాల సహాయపడిన మంచి భార్యయని మన మెరుగుదుము. ఆమె అట్లు సహాయపడి యుండనిచో అనీతిమంతు రాలిగాపరి గణింపబడి ఓడలో ప్రవేశింపక యుండు ను. అనేక శతాబ్దముల క్రితము ఆమె మంచి భార్యయై యుండెను. ఈ 21వ శతాబ్దములో ఒకస్త్రీ మంచి భార్యగా యెట్లగును?

మంచి భార్య తన భర్తకు లోబడు నదియై యుండును (ఎఫెసీ 5:22). ఆమె యిష్ట పూర్వకముగా ప్రేమతో తన భర్తకు లోబడియుండును, క్రైస్తవ స్త్రీలం దరు అట్లే యుండాలి (ఎఫెసీ 5:21). సంఘము క్రీస్తుకు ఎట్లులోబడి యుండు

నో అట్లే భార్య భర్తకు లోబడి యుండాలి (ఎఫెసీ 5:24). "దేవుని వాక్యము దూషింప బడకుండునట్లు యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడి యుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారై యుండాలని" తీతు 2:5లో చెప్పబడి యున్నది. భార్యలు తమ భర్తలకు లోబడి యుండక పోతేవారు నిజానికి దేవ దూషణ చేయువారగుదురు.

మంచి భార్య తన భర్తకు సహాయ కారియై యుండును. మంచి భార్య తన భర్త యొక్క చేతులను ఎత్తి పట్టుకొనును. (ఉదాహరణ : నిర్గమ 17:8-16). అతని దైనందిన క్రైస్తవ జీవితములో ఆమె అతనిని ప్రోత్సహించును. అతను గైకొను నీతి గల నిర్ణయాలన్నిటిని ఆమె సమర్ధించును.

నీవొక మంచి భార్యవా! నీభర్తకును, నీ పైనున్న వారికిని నీవు యిష్టపూర్వకముగా లోబడుదువా? లేదా సణుగులతోను, గొణుగులతోను లోబడుదావా? నీభర్త గైకొను నిర్ణయాలను నీవు సమర్థించు చున్నావా? లేదా వాటిని వివర్శించు దువా?.

**తన చుట్టుయున్న దుష్టత్వములో నోవహు భార్య పాల్గొనుట కిష్టపడలేదు:**

తన కాలము నాటి నరుల "హృద యములోని ఊహ అంతయు కేవలము చెడ్డదట"! ఆమె ఎంత దుష ప్రపంచములో, వాతావరణములో జీవించినదో గదా! నిజానికి నేటిమనలోకము కూడ అట్లే యున్నది. నేటి మన టి.వీ కార్యక్రమాలు, సినీమాలు అసభ్యకరమాటలు, దుష్ట ప్రవర్తన, దుర్మార్గతను ఎక్కువచూపించు చున్నవి. అసభ్యకర వస్త్రములను ధరించు కొన్నవారు వీధులలో విచ్చలవిడిగా తిరు గుట మనము చూచుచున్నాము. వారు నోరు విప్పితే బూతులాడుదురు. నేటి ప్రపంచములో వృద్ధులు యౌవనులు కూడ పవిత్రభావములు కలిగి యుండుట కష్టమే. నోవహు కుటుంబము అయితే అట్టిదుష్ట ప్రపంచములో జీవిస్తుకూడ నీతి మంతులుగా యుండిరి. మనమును నీతిగా జీవించుట అత్యవుసరము.

జలప్రళయమునకు ముందున్న ప్రజలు అసభ్యముగా వస్త్రములు ధరించిరో లేదో మనకు తెలియదు. గాని వారి తలంపులు, ఊహలు అన్నీ కేవలము చెడ్డవని మాత్రము మన మెరుగుదుము. నోవహు యొక్క భార్య నేటి స్త్రీలవలె ఈ రకమైన సమస్యలను ఎదుర్కొని యుండెను. ఆమెకాలపు స్త్రీలు అసభ్యరీతిగా వస్త్రములు అలంకరించుకొని యుంటే నోవహు భార్య మాత్రము దేవుని స్త్రీకి తగినట్లు వస్త్రములు ధరించుకొని యుండును. ఆమె వస్త్రధారణలో నీతి మంతురాలు గనుక

ఆమెకు ఓడలో ప్రవేశములభించెను.

నోవహు భార్య కాలము నాటి ప్రజలుపయోగించు అసభ్యపద జాలము ను ఆమె ఉపయోగించి యుండలేదు. అదేరీతిగా మనచుట్టు యున్న ప్రజలు వాడు అసభ్యకర పదజాలమును వాడ కుండా మనము జాగ్రత్తపడాలి. "మీరు కోపము, ఆగ్రహము దుష్టత్వము దూషణ, మీనోట బూతులు అను వీట న్నిటిని విసర్జించుడి" (కొలస్స 3:8). బూతులతో కూడిన సంభాషణ అసహ్యా కరమైనది. వినువారికి మేలుకలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధి కరమైన అనుకూల వచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోటరానియ్య కుడి. సమస్తమైన ద్వేషము కోపము క్రోధము అల్లరి, దూషణ సకలమైన దుష్ట త్వమును విసర్జించి ఒకనియెడల ఒకడు దయగలిగి ఒకరినొకరు క్షమించుడియని క్రైస్తవులు హెచ్చరింపబడి యున్నారు (ఎఫెసీ 5:1-5).

చెవి ద్వారా వెళ్లినది నోటి ద్వారా బయటికి వచ్చును. గనుక అపవిత్ర సంగతులను వినకుండా మన చెవులను గూర్చి జాగ్రత్త పడవలెను. నీవు నోవహు భార్యలాంటిదానవా? నీవస్త్రధారణ క్రీస్తుకు తగినట్లుగా యున్నాదా? పోకిరి మాటలను నీవు పలుకవు గదా! యితరు లు కూడ సరసోక్తులు, పోకిరిమాటలు చెప్పరాదని ప్రేమతో వారిని హెచ్చరిం చెదవా?

తన కుమారులు దేవుని సేవను, మంచి భార్యలను ఎంచు కోవాలని నోవహు భార్య వారికి ఉపదేశించింది. షేము, హాము, యాపెతులు నీతిగలవారు. దేవునికి విధేయులగు స్త్రీలను వారు పెండ్లి చేసికొన్నారు. దేవుని వెంబడించుట ప్రాముఖ్యమని ఈ యువకులకు తమ తలిదండ్రులు బోధించారు. ద్వితీ 6:6-7 లో మోషే చెప్పకముందే, ఆసూత్రములను నోవహు భార్య ఎరిగి యుండెను. "నేను నీ కాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయ ములో యుండవలెను. నీవు నీ కుమారు లకు వాటిని అభ్యసింపజేసి నీయింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచున ప్పుడును పండుకొనునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను" అని దేవుడు మోషే ద్వారా ప్రజలను హెచ్చరించెను. మనము నోవహుభార్యవలె తరుణము దొరికినప్పుడెల్లా మన బిడ్డలకు దేవుని గూర్చి మాటలాడవలెను.

ఒక కుర్చీలో కూర్చొని బైబిలును పట్టుకొని యుంటే చాలదు, యితరులతో పరిచయం ఏర్పరచుకొని వారితో దేవుని గూర్చి మాటలాడవలెను. మనచుట్టు యున్న ఆశ్చర్యకరమైన ప్రపంచమును బట్టి దేవుని యొక్క సృష్టిని గూర్చి,పరిణామము యొక్క అసంభవాన్ని గూర్చి చెప్పు టకు

మనకు అనేక తరుణములు లభించును. మన క్రియలే మనమాటల కంటే గొప్పగా పలుకునని జ్ఞాపకముంచుకోవాలి. యితరుల యెడల మన ప్రవర్తనను బట్టి మన బిడ్డలు బోధింపబడుదురు. నీబిడ్డలు ప్రేమ, దయ, కనికరముగలవారిగ యుండాలంటే యితరులయెడల నీవు ఆలక్షణాలను కనుబరచాలి. మరియు భక్తిగల వారికి తమ జీవితభాగస్వాములుగా ఎంచుకొనిన వారు పరలోక మార్గమును సుగమము చేయు వారిగా యుండాలని వారికి బోధింపబడాలి. వారు పెండ్లి చేసికొనిన వారు క్రైస్తవులు, క్రీస్తు సంఘసభ్యులు కాకపోతే పరలోక మార్గమును కోల్పోవుదురు.

నీవు నోవహు భార్య వంటిదానవా? నీబిడ్డలకు దేవుని గూర్చి దినమెల్లా బోధింతువా? లేక వారు సండేస్కూలులో నేర్చుకొనే స్వల్పమేనా? నీబిడ్డలు భక్తిగల స్నేహితులను,. జీవితభాగస్వాములను ఎంచుకొనునట్లు బోధించితే నీవు, వారు కూడ దీవించబడుదురు.

నోవహు భార్యను అనుకరించు! ఒకే ఒక్కనిజదేవుని యందు విశ్వాసముంచు, ఆదేవుని వాగ్దానములను నమ్ము నీ బిడ్డలకు దైవభయము విశ్వాసము నేర్పించు. నీభర్తకు సాటియైన సహాయముగా యుండు !!.

- బోనీ రష్మోర్

## క్రీస్తు సువార్త
### ( The Gospel of Christ )

దేవుని యొక్క మంచి వార్త సువార్త. క్రీస్తు ప్రభువు మన పాపముల కొరకు చనిపోయి పాతిపెట్టబడి, ఆయన మూడవ దినాన తిరిగి లేచారనేది (1కొరింథి 15:3,4) దాని మూలసందేశం.

పాపులను స్వతంత్రులనుగా చేయుటకు, లోకమును ఆయనతో సమాధాన పరచుటకు నమ్మకస్థులైన విశ్వాసులను నిత్యజీవమందుంచుటకు దేవుని వాక్యము, రక్షణసువార్త దేవుని శక్తిని, క్రీస్తు ప్రభువు యొక్క సత్యమును కలిగి ఉన్నవి. పౌలుకు అది చాల ప్రాముఖ్యమైన సందేశము. అతని రచలన్నీటిలో ఆతడు సువార్తను గూర్చి మాట్లాడాడు. మానవులందరికి ఒక సంతోషకరమైన, ఆనందకరమైన నీతివంతమైన పరలోకపుతండ్రినుండి వచ్చిన సందేశము సువార్త. పాపులు నీటిద్వారా ఆత్మ ద్వారా క్రొత్తగా జన్మించినపుడు (యోహాను 3:5), సువార్త వారికి క్రొత్తజీవితం ఇస్తుంది.

రోమా 1:16లో "శక్తి" ని గూర్చి చెప్పబడింది. ఒక వ్యక్తి యొక్క జీవితమును మార్చుటకు దేవుని వాక్యము, సువార్త శక్తివంతమైంది. అది నిరీక్షణను, భద్రతను తెచ్చి జీవిత మార్గమును చూపిస్తుంది. దేవుడు

మనతో ఉండగా మనకు విరోధి ఎవడు? ప్రజలను సువార్త నిత్యజీవములోనికి నడిపిస్తుంది. దేవుడు మానవుని హృదయాన్ని (మనస్తత్వం, లోకంపట్ల అభిప్రాయం, జీవనవిధానం) మార్చి క్రొత్త జీవితాన్ని ఇస్తారు. శక్తి అంతా కూడా ఆయనలో ఉన్నది. క్రీస్తు దేవుని యొక్క శక్తియు దేవుని యొక్క జ్ఞానమునై యున్నాడు (1కొరింథి 1:24).

క్రీస్తు ప్రభువు మహిమగల సువార్త యొక్క ప్రకాశము నిరాశగల జీవితంలో, కష్టకాలంలో, శ్రమలలో బలమును, సంతోషమును ఇస్తూ ప్రకాశించును. క్రీస్తు ప్రభువు యొక్క సువార్త అంత శక్తి వంతమైనది (2 కొరింథి 4:3,4). "సత్య సంబంధి యైన ప్రతివాడును నామాట వినును" (యోహాను 18:37). క్రీస్తు వాక్యము మానవుని పాపమునుండి భయము నుండి స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:32).

యిప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏశిక్షావిధియులేదు –శరీరము ననుసరింపకఆత్మనను సరించినడుచు కొనువారికి" (రోమా 8:1) క్రీస్తుప్రభువు బోధలు నిస్పృహగల జీవితాలకు క్రొత్త జీవితం ఇచ్చును. దేవుడు కృపలో ధనవంతుడు. సువార్త ద్వారా తప్ప మనము ఈ కృపను ఎరుగులేము (ఎఫెసి 2:4-6). క్రీస్తు దేవుని కృపయు నీతియునై యున్నాడు. దేవుని కుమారుని యందు విశ్వాసము మన జీవితమును మారుస్తుంది. (2 పేతురు 1:3-11). ఇంత గొప్ప రక్షణను మానవులు నిర్లక్ష్యం చేయకూడదు (హెబ్రీ 2:1-10). "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను నెరవేరుస్తారు" (యోహాను 14:15) అని యేసు ప్రభువు చెప్పారు. విశ్వాసము, మారుమనస్సు, బాప్తిస్మము అనునవి క్రీస్తు నందలి నూతన జీవితము యొక్క ఆరంభము (హెబ్రీ 11:1,6; రోమా 6;అపొ.కా 2:38; 8:37). క్రీస్తుసువార్త రక్షణకొరకు దేవుని శక్తి; అది దేవుని సత్యము, పాపిదేవునితో సమాధానపడుటకు క్రీస్తు మార్గము. అదినీతి ఎందుకనగా సువార్త మానవులందరికి క్రీస్తు మార్గము, అది నీతి ఎందుకనగా సువార్త మానవులందరిని క్రీస్తువైపుకు నడుపుతుంది. విధేయతకు దాని బహుమానము నిత్యజీవము.

– హేన్స్ డెడెర్షక్

# విగ్రహములు & దేవుడు
## (Idols Versus God)

విగ్రహములు మానవులచే చేయడినవి – దేవుడు మానవుని చేసారు.

విగ్రహములు మానవులచే మోసికొనిపోబడ్తాయి – దేవుడు తన కిష్టమొచ్చినచోటకు వెళ్తారు, వుంటారు, సర్వాంతర్యామి.

విగ్రహముల చెక్కచే చేయబడితే, అవినరకబడి మల్చబడ్తాయి, దేవుడు చెక్కను చెట్లను చేసారు.

విగ్రహములు బంగారము, వెండి మొదలగులోహములచే పోత వేయబడ్తాయి, దేవుడు వెండిని, బంగారమును చేసారు.

విగ్రహములు మానవునికి యేమీ చేయలేవు, దేవుడు మానవుని కేమైనా చేయగలరు.

విగ్రహములు సజీవమైనవికావు. దేవుడు సజీవుడు

విగ్రహములకు యేమీ తెలియదు. దేవునికి అంతా తెలుసు

విగ్రహములు నాశనమగును. దేవుడు నిత్యమూ వుండు వారు

విగ్రహములు భూమికి యేమీ చేయలేవు. దేవుడు భూమిని కంపింపచేయును

విగ్రహములు కల్పితములు, అసత్యము. దేవుడు సృష్టికర్త. సత్యము.

కీర్తన 115:3–8 చదువుము

ంతంలో తమ ప్రాణమును కోల్పోయిరి. ఆ గ్రామములో 5000 మంది క్రైస్తవులు తంలో జరిగిన హింసవలన చెల్లాచెదురైపోయిరని ఇంచుమించు 200 మంది చంపబడ్డారని స్థానికులు తెలియజేసిరి. రిక్కీగారు, జాన్సన్ గారు తమ పర్యటనను ముగించుకొనగా, జాన్సన్ గారు రైలుమార్గమున కాకినాడ చేరుకొనిరి. రిక్కీ గారు బొలాంగీర్ నుండి నవరంగపూర్ వెళ్ళి అక్కడ కొంత సమయమును గడిపి కొరాపుట్ మీదుగా కాకినాడ సురక్షితముగా చేరుకొనిరి. ఈ సోదరులిద్దరికీ ఒరిస్సాలో సోదరులు బికాస్ చంద్రదీప్, మసీయా గొమాంగోమరియునీలేంద్ర ఛత్రియా గార్లు బహుగా సహాయపడిరి. కాకినాడ సత్యవాణి ఆఫీసు ద్వారా ఒరియా బైబిలు కోర్సులో ఇప్పుడు అరవైవేల మంది చేరియున్నారు. ఆకోర్సు పూర్తి చేసినవారికి ఒరియా భాషలో ఉచితముగా బైబిలు అందజేయబడుచున్నది. మరియు కాకినాడ నుండే 'సత్యబాణి'యను ఒరియా మేగజైను గత 16 సం॥ల నుండి నిరాటంకముగా నడిపించబడుచున్నది. ఒరియా భాషలో సహోదరి కబితా గూటం గారి కృషివలన అనేక పుస్తకములు, కరపత్రికలు ముద్రించబడి ఆ రాష్ట్రములో పంచబడుచున్నవి. ఈరీతిగా కాకినాడ సత్యవాణి క్రీస్తుసంఘము ద్వారా ఒరిస్సా రాష్ట్రములో జరుగుచున్న గొప్ప సువార్తపని కొరకు చదువరులు ప్రార్థించమనవి.

2012 ఫిబ్రవరి 4వ తేదీ శనివారం కొత్తపేట మండలం పలివెల గ్రామములో నిర్మించబడిన క్రీస్తుసంఘ ఆలయము సోదరులు రోయస్‌గారు, పి.జె.కృపాలినీ గార్ల చేతులమీదుగా ప్రతిష్ఠింపబడెను. పలివెలలో కృపాలినీగారు అవిరామకృషి చేసి, అనేక వ్యయప్రయాసలకోర్చి ప్రభువు సేవార్థమై చక్కటి ఆలయమును నిర్మించిరి. వందలాది సువార్తికులు, సభ్యులు, మిత్రులు హాజరై ఆ కార్యక్రమమును జయప్రదముగావించిరి. స్థానిక ఎమ్.ఎల్.ఎ. శ్రీ బందారు సత్యానందముగారు కూడ హాజరై ప్రభుత్వము దరపున పలివెల క్రీస్తుసంఘమునకు తమచేతనైన సహాయ సహకారము నందించెదనని ప్రసంగించిరి. రోయస్‌గారు, జాషువాగూటం గారు వాక్యోపదేశముచేసిరి. కృపాలినీ దంపతులు అనేకమంది శాలువలు, పూలమాలలు వేసి అందరినీ సత్కరించిరి. వి.చిన్నయ్య గారు అధ్యక్షులుగా యుండి కార్యక్రమమును చక్కగా నడిపించిరి. యన్. ఏలియా, యి.కె.వి.ప్రసాదరావు గార్లు ప్రార్థనలు నడిపిరి. వచ్చిన వారందరికీ మంచి విందు ఏర్పాటుచేయబడెను.

**2012 క్రొత్త సంవత్సర కేలండర్లు సత్యవాణిలో లభ్యమగుచున్నవి.**

**ఒక్కొక్కకాపీ 25రూ॥లు మరియు పోస్టేజి 10రూ॥లు అగును. వలయువారు సత్యవాణికి వ్రాసి డబ్బు పంపిపొందవచ్చును.**

**మా చిరునామా:**

**సత్యవాణి 7-9-35, సాంబమూర్తి వీధి, కాకినాడ - 533 004.**

**ఫోన్ : 0884 - 2363722**

## మీకొకగొప్పసదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్బీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O. పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

**Satya Vani**

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722

RNI Regd. No. 69973/98
Postal Regd. No AP/KD-02/2012-2014

TO

From:
**SATYA VAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004